గోలకొండ పత్రిక

సంపుటము 11, సంచిక 90

Estd... Reg 45

గోలకొండ పత్రిక

హైదరాబాద్, ఆదివారం 7-4-1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

6 పేజీలు అణాన్నర (లేక 10 నయాపైసలు)

గోలకొండ పత్రిక

రాత్రి పన్నెండు గంటల వరకు ఎవరోన్నే మాలు, వారు

ప్రథ... వారుతప్ప పట్టణాలకు రేట్లను నయాపైసలకు మార్చి లంకా నిద్రించే ఉంటాలకు గ్రామములకు జిల్లా మూడుమూల రోజులలో అందగలవు వట్టి. కావున ఏప్రిల్ నెలాఖరు వరకు విశేషము పరీక్షకోసం మాత్రమే ఆ మ్మూటను మా విజ్ఞప్తి కొర్తున్నాము. నయాపైసల రేటు ప్రకారము ఒక అణా ఒక నయాపైసా చొప్పున తెలంగట్టి పాఠకులు, అభిమానులు కొత్త గ్రాహకులు చెలామణికి కోడ్పడగలరని ఆశిస్తున్నాము.

మేనేజర్
గోలకొండ పత్రిక

కుష్ఠు & బొల్లి

మా ఔషధములు ఇండియాలోనేగాక సింహళము, బర్మా, టాంగనీక (ఆఫ్రికా) మొదలగు తదితర దేశములందు ప్రఖ్యాతి గాంచినవి. వేలాది రోగుల నుద్ధరించిన దేశీయ మొదటి కంపెనీ. నలభై, నేట్లాగు ఉచితము

రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) స్థాపితము 1920

బ్రాంచి ఆఫీసు 3560 కింగ్సువే సికింద్రాబాదు

H.O. గోకులపురం, (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

నేటినుండే పాతగిర్నీ చేనేత కేంద్ర సహకారసంఘం వశం

నిజలింగప్ప డా॥ కట్టూల పునర్వరణం

బెంగుళూరు, ఏప్రిల్ 6

మైసూరు ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఈ వేళ తిరిగి ఏకగ్రీవంగా మైసూరు శాసనసభా కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఎన్నికయ్యారు.

ఈ సాయంత్రం జరిగిన నాయకుని ఎన్నిక సమావేశంలో పోటీ లేకపోవడం లేనందున శ్రీ నిజలింగప్ప ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు సమావేశానికి అధ్యక్షత వహించిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. హనుమంతయ్య ప్రకటించారు.

శ్రీ కట్టూ పునర్వరణం

మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి తిరిగి ప్రస్తుతముఖ్యమంత్రి డా॥ కె. ఎన్. కట్టూ ఎన్నుకోబడ్డారు.

రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ [illegible] మంత్రి శ్రీ కాశీతమల్ జైన్ బాబా (ప్రస్తు[illegible]), శ్రీ [illegible] గోవింద నేలా (ముఖ్యకార్యదర్శి పి.సి.సి అధ్యక్షుడు) పోటీచేయగా ఓడిపోయారు.

సిలోన్‌లో ఏడేళ్లకి మెచ్చనివారు

650 వెలమంది మిగిలి పోగల వైనం

కొలంబో, ఏప్రిల్ 6

సిలోన్ ప్రభుత్వం పౌరసత్వానికై పెట్టుకొన్న భారత జాతీయుల దరఖాస్తుల విచారణ ముగించి చివరకు ఆ దేశంలో 650 మంది ప్రజలు ఏడేళ్లకి చెందని వారిగా మిగిలి పోగలరు

ఇండో సిలోన్ వ్యవహారాల మాజీ కమిషనర్ ఈ విషయాలు చెప్పారు- వీరిని తిరిగి భారత దేశానికి పంపేలా ప్రోత్సహించడానికి సిలోన్ ప్రభుత్వం సిద్ధం చేసిన స్కీము ప్రకారం 160 మిలియన్ రూపాయల అవసరం ఏర్పడుతుంది ఈ సమస్య సిలోన్ ఆర్థికపరిస్థితిపై పెద్ద ప్రభావాన్ని చేస్తున్నదని వీరు పేర్కొన్నారు-

అణుబాంబు వ్యతిరేక ఉద్యమం

చేర్చుటకు ఒక భారతీయ విప్లవవాది సుసిద్ధత

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 6

అణుబాంబు పాటవపరీక్షలకు వ్యతిరేకంగా ఉద్యమం సాగించే ఉద్యమంలో పాల్గొనడానికి ఒక భారతీయ విప్లవకారి తన సంసిద్ధతను కనబరచాడు బ్రిటిష్‌వారు అణుబాంబుల స్ఫోటనమన్న క్రిస్టమస్ దీవుల సమీపానికి వెళ్లనున్న ఓడ బృందంలో తనకు చేరగలడు- మేరెలో ఈ పరీక్షలు జరుగనున్నవి తుతంచేసు డాక్టర్ రాజారామ్, టోకియోలోని అణుప్రయోగ వ్యతిరేక కమిటి అధ్యక్షుడికి ఒకలేఖ వ్రాస్తూ తనకూడా ఆ దీవుల సమీపానికి వెళ్లేబృందంలో చేర్చుకొనవలసినదిగా కోరాడు.

7 న్నర లక్షలకు కొనగా, 2 న్నర లక్షల ప్రభుత్వ ఋణం

తానిచ్చే నబ్బిడీలఖాతాకు ఋణధనం జమకట్టడానికి రాష్ట్రం నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 5

హైద్రాబాదు స్పిన్నింగ్ వీవింగ్ మిల్స్-పాతగిర్నీని హైద్రాబాదు చేనేత పారిశ్రామిక కేంద్ర సహకారసంఘము 7 న్నర లక్షలకు కొనివేసినట్లు తెలుస్తున్నది.

ఈ పాతగిర్నీలో 500మంది కార్మికులుపనిచేస్తుండేవారు- కొన్ని ఆర్థిక తదితర కారణాలవల్ల మిల్లు గత మూడేండ్లనుండి పనిచేయడములేదు. ఈ మిల్లును తెరవాలని చాలా కాలముగా కార్మికసంఘాలన్నీ కోరుతూ వచ్చాయి-

హైద్రాబాదు చేనేత సహకార సంఘము పాతగిర్నీని నిర్వహించేందుకు ప్రభుత్వము 2 న్నర లక్షల ఋణం మంజూరు చేసినందనీ యీ డబ్బు సహకారసంఘానికి ప్రభుత్వం యివ్వవలసినచేచ్చే నబ్బిడీ చెల్లింపుల లెక్కకు జమకట్టబడుతుందనీ మాకు తెలుస్తున్నది.

పాతగిర్నీ నిర్వహణ కార్యభారాన్ని స్వీకారోత్సవం రేపు (7 వ తేదీ) ఉదయం 11-30 గంటలకు చేనేత కేంద్ర సహకార సంఘం జరుపుతుంది మంత్రులు, ప్రముఖులు, అధికారులు, పరిశ్రమల శాఖా (ఎ-వి-ఎన్)

బాయిలర్ అటెండెంట్ల పరీక్షలు

హైద్రాబాదు, ఏప్రిల్ 5

మొదటి, రెండవతరగతుల బాయిలర్ అటెండెంట్ల పరీక్షలు హైదరాబాదులో యీక్రింది తేదీలలో జరుపబడుతవి.

మొదటితరగతిపరీక్ష 23 4 1957, జిల్లాలలోని, నగరంలోని అభ్యర్థులు, రెండవతరగతి పరీక్ష: 24 4 1957 జిల్లాల అభ్యర్థులు. రెండవ తరగతి పరీక్ష: 25 4 1957 హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలోని అభ్యర్థులు.

మొదటి తరగతి పరీక్ష ఫీజు రు 8 10 అ., రెండవతరగతి పరీక్షఫీజు రు.4-6 0అ-హైదరాబాదులోనిస్థానిక ఫీజ్ ఇన్స్పెక్టరుకు దరఖాస్తులు పంపాలి-ఆయన ఆఫీసులో అభ్యర్థియే నిర్ణీత దరఖాస్తు ఫారములు పూర్తిచేసి పంపాలి- సదరు ఆఫీసులో దరఖాస్తులు స్వీకరించే తుదిగడువు 15 4 1957 ఆతేదీ అనంతరం చేరే దరఖాస్తులుగానీ, సూపరింటెండెంటు రసీదులేని దరఖాస్తులుగానీ అంగీకరించబడవు-

వన్య జీవజాలం

వ్యాసరచనా పోటీ ఫలితాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

వన్యజీవజాలం అనే విషయంపై హైస్కూలు స్థాయిలో ఆంగ్లం ఉర్దూ లలోను, భారత దేశంలోని వివిధ ప్రాంతీయ భాషలలోను నిర్వహించబడిన అఖిలభారత పోటీలో వివిధ రాష్ట్రాలకు చెందిన 12 మంది బాలురు 8 మంది బాలికలు బహుమతులను గెల్చుకున్నారు. క్రిందటిఅక్టోబరులో ఈ వ్యాసాలు వివిధ రాష్ట్రాలలో కాలేజ స్థాయిలోని విద్యార్థులనుండి కోరబడ్డాయి- వన్యజీవజాలాన్ని గురించి విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించడమే ఈవ్యాసరచనా పోటీయొక్క ప్రధాన లక్ష్యం-

ఒక్కొక్క బహుమతి విలువ 30 రూపాయలు ఆ బహుమతులు వన్యజీవజాలంపై రచించబడిన గ్రంథాల రూపంలో యివ్వబడుతున్నవి ఆంగ్లభాషలో అస్సాం రాష్ట్రానికి చెందిన శ్రీ ధీరేంద్రనాథ్‌కు, కలకత్తాలోని మోడరన్ హైస్కూలుకు చెందిన కుమారి విజయలక్ష్మి, తెలుగులో చేకనల్లి, నెల్లూరు జిల్లా, (ఆంధ్రరాష్ట్రం)లో బోర్డు సెకండరీ స్కూలుకు చెందిన శ్రీ వి. కృష్ణచెట్టికి, సికింద్రాబాదులోని కె.యస్. కాలిగోన్నక పాఠశాలకు చెందిన కుమారి ఎ. కామేశ్వరికి ఈబహుమతులు లభించాయి.

మిల్లెట్ పథకాన్ని కొనసాగించడానికి

ఓంగోలు, పెద్దాపురం, విజయనగరంలోని మిల్లెట్ స్టేషనులలో పనిచేసే ఉద్యోగులకు 1-4-57 నుండి ఒక సంవత్సరంవరకుపొడిగించబడడానికి ప్రభుత్వం సుంకారీ ఇచ్చింది.

కేరళ ప్రభుత్వ తొలి నిర్ణయం

రాజకీయ ఖైదీల విడుదల

త్రివేండ్రం, ఏప్రిల్ 6

కేరళలో నిన్న ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం నేడు తన ప్రథమ సమావేశంలో రాష్ట్రంలోని రాజకీయ ఖైదీలందర్నీ విడుదల చేయడానికి నిన్నటి వరకూ జరిగిన శిక్షలు విధింపబడిన వారందరికీ మాఫీ ఇవ్వడానికి నిర్ణయించింది.

నిజాంబాద్ జిల్లాలో అంటువ్యాధులు

140 మందికి పైగా మృతి

నిజామాబాదు, ఏప్రిల్ 6

మశూచివ్యాధి ఈ జిల్లాలో 114 మందికి సోకి 75 మంది మరణించారు- కలరా 120 మందికి సోకగా మరణించినవారిసంఖ్య 70

వైద్య అధికారులు ఈ అంటువ్యాధుల ఉధృతాన్ని తగ్గించుటకు గట్టి కృషి చేస్తున్నారు. 90 వేల మంది [illegible] లక్షకుపైగా [illegible]

రెండవ ప్రణాళిక తొలిసంవత్సర వ్యయం

రు. 4 కోట్ల తగ్గింపు

సంభవం కాగల సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 6

రెండవ ప్రణాళిక యొక్క తొలి సంవత్సరానికై కేంద్రం ఇచ్చే అప్పులు గ్రాంటులలో కొంత తగ్గింపు ఉండగలదన్న అంశాన్ని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నది

దేశంలో ఏర్పడిన కొన్ని అత్యవసర పరిస్థితుల మూలంగా ఇట్టికోత అవసరం కలిగినది. రెండవపంచవర్ష ప్రణాళిక తొలి సంవత్సరానికై అనలుకు రు 3520 లక్షల కార్యక్రమం సిద్ధం చేయబడినది. 348 కోట్లకుమార్చబడినది. ఇప్పుడు ఇందు ఇంకొక మూడు నాలుగు కోట్ల రూపాయిలు తగ్గింపుచేయబడగలవని తెలుస్తున్నది

చట్టబద్ధంగా నే నయా టప్పారేట్లు

తంతిపాలాశాఖ లాభనష్టాలను చేరేజు

పోస్టు డైరెక్టర్ జనరల్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

నయాపైసల మానంలో ప్రస్తుతం [illegible] అమలు పరచబడుతున్నవి, ఇతర పోస్టల్ రేట్లకు [illegible] అధికారం ఏర్పడినందుకు [illegible]లో వస్తున్న విమర్శల దృష్ట్యా పోస్టు తంతి శాఖాలాఖ డైరెక్టర్ జనరల్ ఒక ప్రకటన చేస్తూ యీ కొత్త పోస్టు ఇండియా కాయిన్ (నవరణ) చట్టం 1955వ అనునది చట్టబద్ధంగానే జరిగిందని వివరించారు.

ఈ చట్టం, ప్రకారం కేంద్ర ప్రభుత్వం నియమించిన నయాపైసల మానం సగము వ్యవహారాలకేగాని పోస్టల్ రేట్లకు వర్తించదని డైరెక్టర్ జనరల్ తెలిపారు దశాంశ పద్ధతి నాణాల పోస్టల్ బిల్లు వల్ల 16 అణాలకు 64 కాసులు లేదా 192 పైసలే పట- కాగా పైనున్న కొనల్ల తుడిచివేయడం ద్రవ్య వ్యవహారాలకేగాని పోస్టల్ వ్యవహారాలకు కాదుకనుక దశాంశ పద్ధతి ప్రకారం పర్సపే పూర్తి విభాగాన్ని కూడ దృష్టిలో ఉంచుకొని డాన్ని దగ్గరి అంకెకు పూర్తీకరించడంవల్ల కొద్దిమార్పు సంభవించక తప్పదని డైరెక్టర్ జనరల్ ప్రకటనలో ఉంది.

చట్టం ప్రకారం కనీసం విలువ 12.5 నయాపైసలుతుండనీ అనుపైన లేనందున ఇప్పటికే ఏటా 49 లక్షల నష్టానికి పాల్పడుతున్న తపాలా శాఖకు మరింత నష్టం చేకూర్చడం అభిలషణీయం కాదుకనుక కనీస విలువ 13 నయాపైసలు చేయబడిందని వివరించబడింది. లేదా 12 నయాపైసలే ఉంచుతే ఏటా 42 లక్షల నష్టం వస్తుందట, ఇప్పటికైనా బుక్‌పోస్టు, కాంపుల్ పార్సెల్ రేటు దశాంశ పద్ధతి ప్రకారం 6.25 పైసలు కాగా 6 పైసలుగానే నిశ్చయించడం వల్లను రేటులపైగల ప్రతి 2 న్నర తులాల బరువుకు 3.125 నయాపైసలకు బదులు 3 పైసలుగానే నిర్ణయించినందువల్లను ఏటా 38 లక్షల నష్టమే వస్తున్నదని తెలుపబడుతున్నది.

అలాగే స్టాంపుల అమ్మకాలు కూడాను, అందువల్ల పాతకవర్లు వాడేవారు పైన ఒక నయాపైసా స్టాంపు అంటించి వాడవలసి ఉంటుందనీ దీన్ని అర్థంచేసుకొననూహరించాలనీ డైరెక్టర్ జనరల్ ప్రకటనలో ఉంది

ఒరిస్సాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హేతువులు

మెహతాబ్ మంత్రివర్గ ప్రమాణస్వీకార అనంతరం గవర్నర్ వివరీకరణ

భువనేశ్వర్, ఏప్రిల్ 6

డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ నాయకత్వాన యీ ఉదయం 11 గంటలకు ఒరిస్సాలో కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు ప్రమాణ స్వీకారం కావించారు: ఒరిస్సా అకౌంటెంట్ జనరల్ అతిథిగా అవరణలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో నగరంలో లేనందున శ్రీ శాఖాశాత్ రాజ్ కర్ణ మినహిలిన 8 గురు మంత్రులు 4 గురు డిప్యూటీ మంత్రులు ప్రమాణాలు స్వీకరించారు- రేపు పోస్టు పోలియోల కంపినీ జరుగుతుంది.

ఒరిస్సా గవర్నర్ శ్రీ భీమసేన సచార్ సాధారణంగా ఉండే సంప్రదాయానికి భిన్నంగా నేడు ప్రమాణ స్వీకారానంతరం ఒక ప్రసంగం చేస్తూ తాను డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్‌ను మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందని ఆహ్వానించినందుకు కలిగిన హేతువులను వివరించారు- ఏ పరిస్థితుల లోనూ రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన రాకూడదని నిర్దిష్టమైన ప్రయత్నములో డాక్టర్ మెహతాబ్‌కు తాను ఆహ్వానం అందించినట్లయిన అన్నారు. పరిస్థితిని సంపూర్ణముగా అవగాహన చేసుకునేందుకు అన్ని పక్షాల నాయకులతో తాను చర్చలు జరిపాడనీ తనతో చర్చలకువచ్చిన తనకు తోడ్పడినవారందరికీ అభినందించుకున్నారనీ సచార్ అన్నారు- దీనంతటి యొక్క ఫలితంగా కాంగ్రెసుపార్టీ నాయకులకు 65మంది సభ్యుల బలం ఉందని తేలింది- ఇక పోతే 62 మంది మరఖ్యి సాయంలేకుండా 63అంకెదాటి పోనీ అవసరం వ్యతిరేకులన్నారు- మిగిలిన 12 గురు తాము తటస్థంగా ఉంటామన్నారు, వారిలో ముగ్గురు యిద్దరుకూడా రాయబారాలేని వారున్నారు- కాబట్టి మెజార్టీ కాంగ్రెస్ పార్టీకే స్వతంత్రంగా ఉండగలదని నిశ్చయించారు- శ్రీ సచార్ తెలిపారు- తన నిర్ణయంపై విమర్శనలను దూరం చేయడానికే తనే అసాధారణ ప్రవర్తనం చేస్తున్నట్లు గవర్నర్ వివరించారు కూడా-

కేరళ మంత్రివర్గం పోర్టుఫోలియోలు

త్రివేండ్రం, ఏప్రిల్ 6

ముఖ్యమంత్రి శ్రీ పంబాల్ పిళ్లై సాధారణ రాజ్యాంగములు అండ్ అర్డర్, కమ్యూనికేషన్ మరియు ప్లానింగ్

శ్రీ సి. అచ్యుతమేనన్ ఫైనాన్సు శాఖ, ఇన్సూరెన్సు వాణిజ్య పన్నులు, స్వయపాయ (అబ్కారీ పన్నులు,) ఇనకమ్‌టాక్సు, స్వయ సాయము పాలుపంచుకుంటారు.

శ్రీ కె. సి. జార్జి అటవీ, ఆబరీ, సివిల్ సప్లయి శాఖలు.

శ్రీ కె. పి. గోపాలన్ పరిశ్రమలు, గనులు, భూగర్భ పరిశోధన, సిమెంటు, ఐరన్ అండ్ స్టీల్ (ఇనుము-ఉక్కు) కమ్యూనికేషనులు, అభివృద్ధిశాఖ, వాణిజ్య శాఖలు

శ్రీ టి. వి. థామస్ కార్మిక, రవాణా, మునిసిపాలిటీలు, స్పోర్ట్సు శాఖలు

శ్రీ కె. పి. వర్కీ పౌర సరఫరాలు, వెనుకబడ్డ జాతుల సముద్ధరణ, పంచాయతులు, జిల్లాబోర్డులు, గృహ నిర్మాణము సెటిల్మెంటు పునరావాస శాఖలు.

కుమారి కె. ఆర్. గౌరి రెవెన్యూ శాఖ మరియు ఎక్సైజ్, పర్యాటకము, దేవాదాయ ధర్మాదాయము [illegible]

శ్రీ టి. ఎ. మజీద్ కొత్త పరిశ్రమలు, మంత్రి పబ్లిక్ వర్క్సు శాఖ నిర్మాణము కమ్యూనికేషనులు, ఓడరేవులు, రైల్వేలు ప్రచారశాఖలు

శ్రీ జోసెఫ్ మున్‌దస్సేరి విద్యా సహకార సంస్థ స్టేషనరీ ముద్రణ మ్యూజియములు మరియు ప్రదర్శన శాలలు శిల్పకళాఖండములు వగైరా.

డా॥ ఎ. ఆర్. మీనన్ కొత్తపైన మంత్రి ఆరోగ్య ఆయుర్వేద శాఖలు

శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ న్యాయశాఖా మంత్రి, లా కార్యనిర్వాహక శాఖ ఎన్నికలు సివిల్ క్రిమినల్ న్యాయ పరిపాలనలు, వ్యవసాయ విద్యుచ్ఛక్తి శాఖలు.

అధికారులకు నెహ్రూ హితవు

'ప్రజాభిప్రాయం' గుర్తెరిగి ప్రవర్తించాలి'

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

"ప్రభుత్వాధికారి పద్ధతి ఎప్పుడు రాజకీయపక్ష పద్ధతిలాగా ఉండాలి అంటే ఓట్ల ప్రచార సమయంలో రాజకీయ పక్షపద్ధతి కాదు సాధారణ సమయాల్లో రాజకీయ నాయకుడు ప్రజల నాడిని గమనించగలిగినట్లుగానే ప్రభుత్వాధికారికూడా తన ప్రవర్తన వల్ల ప్రజల్లో విశ్వాసం కలిపించి తాను ప్రజల్లో ఒకరుగా పరిగణింపబడాలి" అని ప్రధాని నెహ్రూ యీ వేళ అన్నారు.

ప్రపంచంలో పోలీసు రాజ్యం అంటూ ఎక్కడాలేదు- ఆర్థిక సాంఘిక ప్రగతితో ప్రభుత్వ నిర్వహణ రంగం కూడా విస్తరించింది. కన్నులు వసారూచేసి శాంతి కాపాడుతూ మాత్రమే ఉండే రోజులు పోయాయని నెహ్రూ అన్నారు.

ఈ వేళ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యక్షత వహించిన కాను వైదొలగ దలుస్తున్నానని నెహ్రూ పేర్కొన్నారు. కాని నెహ్రూ పేరునే శ్రీ ఎన్.వి. గాడ్గిల్ ప్రతిపాదించారు. వేరే ప్రతిపాదన ఉంటే చెప్పండని నెహ్రూ అన్నారు ఎవ్వరూ మరు పలుకలేదు. అయితే మరో ప్రతిపాదనలేదు కనుక శ్రీ గాడ్గిల్ ప్రతిపాదన ఆమోదింపబడినట్లవుతుందని నెహ్రూ పేర్కొన్నారు.

ప్రభుత్వాధికారుల విధులను గురించి శ్రీ నెహ్రూ తెలుపుతూ ప్రజాస్వామ్యములో ప్రజలెప్పుడూ పరిపాలన తమచేతులకొరకేనని నమ్మలేకుంటే అది యేనాటికో విచ్ఛిన్నం కాకతప్పదనీ కాబట్టి అధికారి ప్రజాభిప్రాయాన్ని జాగ్రత్తగా గమనిస్తూ ప్రవర్తించాలని అన్నారు-

నాలుగు మున్సిపాల్టీలనుండి 7న్నరలక్షల ఋణాలకుఅభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 6

విజయవాడ నగరంలో ప్రజాయితీ పథకం నిమిత్తం రు. 3.92 లక్షల అవసరం విజయవాడ మున్సిపాలిటీ పెట్టిన విన్నపం దరఖాస్తును ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రకటిస్తుంది

సంగ్యాల మున్సిపాలిటీకూడా నీటి సప్లయి స్కీంకోసం లక్షా 10 వేల రూపాయల ఋణాన్ని కోరుతూ దరఖాస్తును పంపింది. అలాగే గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నీటి సప్లయి స్కీము కై లక్ష 25 వేల ఋణానికి, పెద్దాపురం మున్సిపాల్టీ నుండి 86 వేల కోరుకు దరఖాస్తులు చేరాయి

వీటిని గెజెటులో ప్రకటించిన తర్వాత నాలుగు రోజుల వరకు ప్రజాభిప్రాయాన్ని అక్షేపణ లున్నట్లయితే అలోచిస్తుంది

(ఎ ఎన్-ఎన్)

'వసంత ఋతువులో ప్రజారోగ్యం'

విజయవాడ, ఏప్రిల్ 6

విజయవాడలోగల ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యాలయమందు నిన్న ఉగాది పర్వదిన మహోత్సవ సందర్భములో 'వసంత ఋతువులో ప్రజారోగ్యం' అను విషయముపై ఉపన్యాసములు జరిగినవి-

ఆహార ధాన్యాల నిల్వలు

ఎ. పి. జైన్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఆహార ధాన్యాలను నిలవ చేయడం విషయంలో ప్రభుత్వం చాలా జాగ్రత్త వహిస్తున్నది- నిలవకు తగ్గ ఆహారధాన్యాల నిల్వలే మనకు పట్టాలన్నారు అని కేంద్ర ప్రణాళిక ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ. పి. జైన్ యిక్కడ ప్రాంతీయ ఆహార శాఖా డైరెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు. ఉత్తర, తూర్పు, పశ్చిమ, దక్షిణ మండలాల ఆహారశాఖా డైరెక్టర్లు, ఆహార శాఖా మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప, కార్యదర్శి శ్రీ వి. వి. నాథన్ ప్రభృతులు సమావేశములో పాల్గొంటున్నారు-

నియ్యాన్ని తగు మాత్రంగా నిల్వ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. నియ్యంకంటే గోధుమ విషయంలో మనపరిస్థితి మెరుగ్గా ఉంది- సుమారు 15 లక్షల గోధుమను నియ్యాన్ని విదేశాల నుండి దిగుమతి చేయడానికి ఇండియా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది- చౌకదుకాణాల ఏర్పాటు జరుగుతుందనీ, అయితే కొన్ని చోట్ల కొనసాగుతున్న దురాచారాన్ను తొలగించడానికి తగు ఏర్పాట్లు చేయాలనీ అన్నారు

ప్రాచ్య విద్యా విపశ్చిత సమ్మేళనం

ఢిల్లీలో డిసెంబరులో 19వ మహాసభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

అఖిలభారత ప్రాచ్య విద్యా విపశ్చిత్సమ్మేళనపు 19 వ మహాసభ ఈసారి ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన డిసెంబర్ 27 28 29 తేదీలలో జరుగును- ఈ మహాసభకు పాట్నా విశ్వవిద్యాలయ చారిత్రక శాస్త్రాధ్యాపకులగు డా యస్- అల్టేకర్ అధ్యక్షత వహిస్తారు. ఇతర విభాగాలకు ఈ కింద పేర్కొనబడిన వ్యక్తులు అధ్యక్షులుగా వుంటారు -

వేదవిభాగము డా-వి-యం-అప్టే (నాగపూర్ విశ్వవిద్యాలయం), ఈరాన్ యన్ డా- హెచ్- మీర్జా, (మిర్జా పీఠ, ఉద్యాద), సంస్కృతం ఆచార్య లింగాచారణ శాస్త్రిపర్తి (ప్రెసిడెన్సీ కాలేజి, కలకత్తా), ఇస్లాం సంస్కృతి ఆచార్య హుమాయూన్ కబీర్, యం-పి- (న్యూఢిల్లీ), అరబ్బీ, పారశీకం డా- జి ఢిల్లోన్, (14 నర్కుల్ రోడ్, కలకత్తా17), పాలీబౌద్ధం డా-యస్- అయ్యస్వామిశాస్త్రి, (శాంతి నికేతనం), ప్రాకృతి, జైనమతం ఆచార్య దళసుఖమాలవనియా, (బనారసు, హిందూ విశ్వవిద్యాలయం), చిత్ర డా డి-ఎ-సర్కార్, (భారత ప్రభుత్వ ఎపిగ్రాఫిస్టు, ఊటకమండలం), ఆర్ష డి- పి శ్రీనివాసాచారి, (ఆర్షశాఖ, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు), భారతీయ భాష డా- అత్యేంద్రశర్మ, (ఉస్మానియా విశ్వవిద్యాలయం), ద్రవిడ సంస్కృతి ఆచార్య టి- యస్- శ్రీకాంతయ్య (మహారాజా కళాశాల, మైసూరు), వేదాంతం, మతం ఆచార్య కె- సి- పాండ్యే, (లక్నో విశ్వవిద్యాలయం), సాంకేతిక విజ్ఞానశాస్త్రం లలితకళలు, డా- వి- రాఘవన్, (అడ్రాసు విశ్వవిద్యాలయం), ఇంతేగాక ఆధునిక భారతీయ భాషలకు సంబంధించిన విభాగాలు కూడా వుంటాయి.

పాల్గొనాలనుకుంటే అభిసేకము కలవిద్వాంసులు ఈ మహాసభకు సభ్యులుగా చేరవచ్చును. సాధారణ సభ్యత్వానికి రూ-10లు జీవితపోషక సభ్యత్వానికి రూ 100లు చందా.

సభ్యులకు ఢిల్లీకి పోయివచ్చుటకుగాను ఒక కార్డుతూర్పే టెల్లించు వరకాయము కల్పించ బడుతుంది దుభాష్యత్వ పత్రములు ఇతర వివరములు ఢిల్లీ- 8, ఢిల్లీ విశ్వవిద్యాలయం, స్టాటక కార్యదర్శి డా-ఎ-వి వెల్జీనుంచి తెప్పించుకోవచ్చును

డా. రామకృష్ణగోపాల భండార్కర్ 19 9 సం- లో అ- భా- ప్రాచ్య విద్యా విపశ్చిత్సమ్మేళనాన్ని ఆరంభించారు. ఈ సంస్థ ప్రాచ్య భాషా పరిశోధనలో ఆసక్తి గల విద్వాంసులకు గత నాలుగు శతాబ్దాలుగా జాతీయ అభిప్రాయ వేదికగా రూపొందింది. ఇప్పుడు దీని సభ్యత్వం 800లు- దూర ప్రాచ్య దేశాలు, బిరోపాఖండ దేశాల విద్వాంసులుకూడా ఇందులో సభ్యులుగా వున్నారు. దక్కనుపోర్టు గ్రాడ్యుయేట్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ సంపుటిక రించుచున్న సంస్కృత భాషాసాహిత్య శబ్దకోశము, భండార్కర్ ఓరియంటల్ రీసర్చి ఇన్ స్టిట్యూటు ప్రకటించుచున్న సమగ్ర మహాభారత సంహిత సంస్కృత సాహిత్య విశ్వకోశములకు రత్నదీపికలు. కావున సంస్కృత విద్వాంసులందరూ తమ తమ పరిశోధక జ్ఞానములను 1957 జూన్ 30 లోగా ఆంగ్లమున డా. ఎ-యస్- అల్టేకర్, కాశీహిందూ విశ్వవిద్యాలయం, పాట్నాకు కనుగొట్లు పంపగలరు

రిస్టువాచ్

రు. 6/- మాత్రమే.

15 జాయల్స్ లో 5 సంగ్యారంటి కలిగి గొలుసులో బహుమతి 6/- అ క్విక్‌మేడ్ రిస్టువాచ్.

పోస్టేజి రు. 1-4-0 అధికము అ కీకరించనియెడల డబ్బు వాపసు ఇవ్వబడును. ఈ స్కీము రోజుకు పొడగించబడినది వ్యాపారాభివృద్ధికి ప్రత్యేకపెట్టబడినది

Indo Commercial Agencies (G P H) Faridabad (PB)

హనుమజ్జయంతి సం॥ చైత్ర శు॥ సప్తమి క 2 53 అర్ధ. పా- 6 15 తె. వ. 5-43 సుంది. భానుసప్తమి తిథి (7+8) ద్వయం- శాలివాహనశకం॥ శే॥ (17-1-1879)

ఏప్రిల్ 8 శు॥ అష్టమి సోమవారము క 1-5 పుష్య- పా. 5 8 ఉ శే-వ 7-14 వరకు. పునః రా- 12-37 మొ॥ 2-7 వరకు. శాలివాహనశకం శే॥ (18-1-1879)

ఏప్రిల్ 9 శు॥ నవమి మంగళవారము ఉ. 10 50 పుష్య. క 3-34 రా. వ- 3-21 మొ॥ 4-49 వరకు శేషతిథి రవి ప్రవేశం. రా. 3-6 శాలివాహనశకం శే॥ (19-1 1879)

గ్రామదానం-సమాజం

(18)

అన్ని వర్ణాలు, అన్ని ఆశ్రమాలు శమ, దమ, కారుణ్య గుణములకు, శ్రద్ధకు చిహ్నములు. ఈ నాల్గు ఒకే సూత్రములో యిమిడివున్నవి. అప్పుడే ధర్మచక్ర ప్రవర్తన మవుతుంది.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 ఏప్రిల్ 7

ఆదివారము

ఆయుర్వేద బోర్డు

రెండు దినాలక్రిందట ఆరోగ్య శాఖా మంత్రిగారు

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు మన రాష్ట్రమునకు ఆయుర్వేదచట్టము ననుసరించి ఒక ఆయుర్వేద సలహా సంఘము నొకదానిని ఏర్పాటు చేయవలెనని ప్రకటించియున్నారు. ఈ సలహాసంఘం ఒక వారము రోజులలో ఏర్పడగలదని వారు తెలిపినందున మూడు, నాలుగు రోజులలో దాని ప్రకటన వెలువడగలదని ఆశింపబడుచున్నది ఈ సలహా సంఘమున అన్ని ప్రాంతాలకు తగిన ప్రాతినిధ్యము ఉండగలదని విశ్వసించుచున్నాము.

మన రాష్ట్రములో దేశీయ వైద్యమును యింతోధికముగా ప్రోత్సహించవలసిన ఆవశ్యకత గలదు, జిల్లాలలో ముఖ్యంగా తెలంగాణ జిల్లాలలో వైద్య సౌకర్యాలు చాల తక్కువగానున్నవి వైద్యుడు దొరకని పల్లెటూళ్ళు యెన్నియో కనుపించుచున్నవి. కొన్ని గ్రామాలలో వైద్యులు కనబడినప్పటికిని వారియందు శాస్త్రీయ విజ్ఞానముయొక్క లోటు కనుపించుచున్నది. అక్షరాస్యులు కానివారుకూడ వైద్య వృత్తి నవలంబించి తమ చేతి మాత్రలతో రోగులను వైకుంఠ యాత్రకువంపించు నిదర్శనాలు కనిపించుచున్నవి. ఈ పరిస్థితిని తొలగించి సరియైన దేశీయ వైద్య విధానము ప్రోత్సహించి ప్రచారముచేయవలసిన ఆవశ్యకత గలదు దేశీయవైద్యమును గూర్చి సరియైన శాస్త్రీయ విజ్ఞానము లేనటువంటి వైద్యుల వలన కలుగుచున్న అపకారమును నిరోధింపవలెను.

ఈ దృక్పథములో పరిశీలించినపుడు దేశీయ వైద్యంలో శిక్షణనిచ్చు సంస్థలను వ్యాప్తి చేయవలసిన ఆవశ్యకతగలదని వెల్లడి యగుచున్నది. కొన్ని నెలల క్రిందట వరంగల్ నగరమున ఆయుర్వేద వైద్యంలో శిక్షణనిచ్చు సంస్థ యొకటి ఏర్పాటు చేయబడియుండెను. ఇటువంటిసంస్థలనుమరికొన్నింటిని యితర జిల్లాలలో కూడ స్థాపించు ఉద్దేశము కలదని మంత్రిగారు ప్రకటించియున్నారు. ఇది చాల ఉపయోగకరమయిన ఉద్దేశము. ఈ ఉద్దేశము ప్రకారము యీ సంవత్సరము దేశీయ వైద్యమున శిక్షణనిచ్చుసంసలు మరికొన్ని స్థాపితమయి అభివృద్ధి చెందగలవని ఆశించుచున్నాము.

ఈ సంస్థలలో స్త్రీలకు శిక్షణ యిచ్చుటకు ప్రత్యేక శ్రద్ధ అవసరము ఇందుకొరకై తగిన సదుపాయములు చేయవలెనని కోరుచున్నాము. ఈ సంస్థలలో స్త్రీల ప్రవేశమును ప్రోత్సహించుటకు సర్వ సౌకర్యములు చేయబడుట అవసరము. ప్రస్తుతము ఏ విధమయిన శిక్షణ లేకపోయినప్పటికిని కొందరు వైద్య వృత్తిని అవలంబించుచున్నారు. ఇటువంటి వారికి గూడ శిక్షణ సౌకర్యాలు కల్పించబడునని మంత్రిగారు ప్రకటించినారు. ఇది చాల అవసరమని మేము భావించుచున్నాము.

ప్రోత్సాహము లేనందున కొన్ని నూర్ల సంవత్సరాలనుండి దేశీయ వైద్యమున పరిశోధన స్తంభించిపోయినది. ఆధునిక అవసరాలకు మరియు పరిస్థితులకు అనుగుణముగా దేశీయ వైద్యమున విశేషించి ఆయుర్వేదమున, పరిశోధనాత్మకమయిన అభివృద్ధి జరుగవలసియున్నది. ఇటువంటిఅభివృద్ధికి తగిన వాతావరణము కలిగించి ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రభుత్వము మీద కలదని మేము మనవిచేయుచున్నాము. ఆరోగ్యశాఖా మంత్రిగారు యీ సత్యమును గమనించగలరని కోరుచున్నాము. శాస్త్రీయమయిన పద్ధతుల ప్రకారము దేశీయ వైద్య విధానము అభివృద్ధి మరియు వ్యాప్తి చెందవలసిన ఆవశ్యకత యీనాడు యెంతయో కలదు. రెండవ పంచవర్షప్రణాళికలో దేశీయ వైద్య విధానమునకు తగిన ప్రోత్సాహము లభించుట మిక్కిలి అవసరము,

న్యాయ్య కార్యనిర్వాహక శాఖలు

మూడు రోజుల క్రిందట ఆంధ్రప్రదేశ్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగారు ఒకానొక విద్వత్‌గోష్ఠిని ప్రారంభించుచు న్యాయ కార్యనిర్వాహక శాఖలు విడివిడిగా ఉండవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటించియున్నారు ఈ ఉద్ఘాటన చాల సమంజసమయినది ఈ విషయమయి సిద్ధాంతరీత్యా అభిప్రాయభేదాలులేవు నిజానికి యీ పద్ధతి హైద్రాబాదు రాష్ట్రములో అనేక సంవత్సరాలనుండి అవలంబింపబడుచుండెను. ప్రస్తుతము తెలంగాణములోని అన్ని జిల్లాలలో యీ రెండు శాఖలు విడివిడిగా పనిచేయుచున్నవి.

ఆంధ్ర రాష్ట్రములో కూడ ఈ సిద్ధాంతము ఆమోదింపబడినప్పటికిని అన్ని జిల్లాలలో యీ పద్ధతి యింకను ఆచరణలోనికి రాలేదని తెలియుచున్నది. వైజ్ఞానికముగా మరియు ఆర్థికముగా అన్ని జిల్లాలకన్న యొక్కువ అభివృద్ధిపొంది ఉన్న తరగతులలో నున్న కృష్ణా, గోదావరి, గుంటూరుజిల్లాలలో న్యాయ, కార్యనిర్వాహక శాఖలు వేరు వేరుగా పనిచేయకపోవుట మిక్కిలి శోచనీయము. ప్రధాన న్యాయమూర్తి గారు ఉద్ఘాటించినట్లుగా యీ జిల్లాలలోకూడ సత్వరభవిష్యత్తులో యీ రెండు శాఖలు వేరుచేయబడి విడివిడిగా పనిచేయగలవని ఆశించుచున్నాము. ప్రభుత్వము యిందుకు తగిన చర్యతీసుకొనగలదని భావించుచున్నాము.

గాంధీ జ్ఞానమందిర్

ప్రతి శనివారం ప్రార్థనలు- ఉపన్యాసాలు

హైద్రాబాదు, ఏప్రిల్ 6

గాంధీజీ జ్ఞాన మందిర్ ఆధ్వర్యములో అశ్రమ ప్రార్థనలకు ఉపన్యాసాలకు గాంధీభవన్‌లో ప్రతి శనివారము సాయంత్రం 5 30 గంటలకు ఏర్పాట్లు చేయబడినవి. ఏప్రిల్ 13వ తి వెంకటరావు సేవర్ క్లబ్ శేరంపేట ప్రకృతివైద్యంపై గాంధీజీ అభిప్రాయాలు అను విషయమై ప్రసంగిస్తారు ఏప్రిల్ 20న స్వామీ రామానందతీర్థ ఎంపి గాంధేయ రాష్ట్రీయాలనూర్చి ప్రసంగిస్తారు ఏప్రిల్ 27న హోంమంత్రి వి గోపాలరెడ్డి గారి ప్రసంగం ఏర్పాటు చేయబడినది.

పశుసంక్షేమ సంఘం స్థాపన

జీవ హింసా నివారణ సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

జంతువుల సంక్షేమ సాధనకుగాను అధికారులూ, అనధికారులతోకూడిన ఒక పశుసంక్షేమ సంఘాన్ని స్థాపించాలనీ, వివిధ రాష్ట్రాలలో వాటికి ఉపసంఘాలుండాలనీ భారత ప్రభుత్వం నియమించిన జీవహింసా నివారణవ్యవహారసంఘం సిఫార్సు చేసింది ఈసంఘం ఇటీవలనే తన నివేదికను సమర్పించింది.

అప్పటి కేంద్రఆహార,వ్యవసాయ మంత్రిత్వశాఖ తీర్మానం మేరకు ఈ సంఘం నియమింపబడింది ఈసంఘానికి శ్రీ కె-కృష్ణమీనన్ అధ్యక్షులు ఈసంఘంలో భారత ప్రభుత్వోద్యోగులూ, పార్లమెంటు సభ్యులూ, తదితర అనధికార ప్రముఖులూ సభ్యులుగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వములో మంత్రిగా నియమింపబడిన తరువాత 1956 జూన్ నెలలో శ్రీ వి కె. కృష్ణమీనన్ యీసంఘాధ్యక్షత వహించి కాకినాడలో నిర్వహించిన యీ సంఘం తన కార్యక్రమాలను నిర్వహించింది.

జగ్‌జీవన్‌రామ్ 49వ జన్మదినం

బసంత్‌గిరిబాగ్ హరిజన కాలనీలో

హైద్రాబాద్, ఏప్రిల్ 6

భారతీయ రిపబ్లికన్ పార్టీ స్థాపకులు కేంద్ర రైల్వేలమంత్రి జగ్‌జీవన్‌రామ్ 49వ జన్మదినం గత రాత్రి బసంత్‌గిరిజిబాగ్‌లోని హరిజన కాలనీలో జరిగినది- కాలనీ చాలా అలంకరింపబడి కన్నుల పండువుగా మార్చబడినది- ఈ జన్మదినోత్సవ సమావేశానికి మునిసిపల్ కార్పొరేటర్ ప్రకాశ్ సంగ్రామ్ అధ్యక్షత వహించారు- ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి కె వి- నరసింగరావుగారు సభను ప్రారంభించారు.

జగ్‌జీవన్‌రామ్‌లో ఉత్తమనాయకుని లక్షణాలు ఉన్నాయని ఇతనికు ఎక్కువ తక్కువల విభేదాలులేవని అస్పృశ్యతమాడా తొలగిపోతున్నదని శ్రీ నరసింగరావుగారు తెలిపారు- హరిజనులు తాము తక్కువ అన్నదాన్ని వదలివేసి తమవానకుదేశసంక్షేమానికి ఇతరులతో కలసి కృషి చేయాలని కోరారు- ఇంకా ఈసమావేశంలో జి-ఎస్- నరసింహులు ఎమ్-ఎల్-ఎ, శ్రీమతి రాజమణిదేవి, శ్రీమతి సుమిత్రాదేవి ఎమ్ ఎల్-ఎ, అంబాదాస్‌రావు, జి- పాపయ్య, వి- జగన్నాథమ్, ఎస్-ఆర్- కాలయ్యగారలు ప్రసంగించారు.

జి- రాజమల్లయ్య ఎంపి శ్రీ జగ్‌జీవన్‌రామ్ చేసిన ప్రజాసేవను వివరిస్తూ హరిజనులు బాగా ముందుగా పదవాలని అన్నారు- వి- రామారావు ఎమ్ ఎల్-ఎ- హరిజనులు విద్యాంగా మెలగాలని సలహా ఇచ్చారు.

భారతాధ్యక్షుని ఎన్నిక

హాయిద్రాబాదు, ఏప్రిల్ 6

అధ్యక్షుని ఎన్నికకై జరుపవేస్తూన్న జరిగిన తేదీలను ఎన్నికల కమీషన్ నిర్ణయించింది.

16 4 1957, నామినేషన్ల స్వీకరణ దాఖలు చేయడానికి చివరి తేదీ- 17 4-1957, నామినేషన్ల పరిశీలన జరుగుతేది, 20 4 1957 అభ్యర్థుల ఉపసంహరణకు చివరితేది 6 5-1957 అవసరమైన యెడల పోలింగు జరుగు తేది

ఆంధ్ర-తెలంగాణా పి.సి.సిల లీనీకరణ

నవంబర్ తర్వాత నిర్ణయం తీసుకొనబడగలదని తెలివిడి

హైద్రాబాదు, ఏప్రిల్ 6

హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు ఎన్-సరోత్తమరెడ్డి ఎమ్ పి- ఢిల్లీలో జరిగిన పి సి-సి- అధ్యక్షుల కార్యదర్శుల సమావేశంలో పాల్గొని నిన్న రాత్రి ధాని నగరానికి తిరిగి వచ్చారు.

ఆంధ్ర-తెలంగాణా పి సి-సిలవిలీనీకరణనుగూర్చి ప్రశ్నించగా వీరు అఖిలభారత కాంగ్రెసు కమిటీ జారీఅయిన ఉత్తరాలు ఆంధ్ర-తెలంగాణా పి-సి-సిల సమష్టి సమావేశాన్ని జరుపదలుస్తున్నదని అందు రెండు ప్రాంతాలకు కలిసి నిర్వహింపబడవలసిన పి-సి-సి- నియమావళి రూపొందింపబడగలదని తెలిపారు- నవంబర్ అంతంలోగా పూర్ణ-పి-సి-సికి క్రొత్త జెనరేట్లు ఎన్నుకోబడుతారు- ఆ తర్వాత పూర్ణ-పి-సి-సి- మరియు ఎ-పి-సి-సిల లీనీకరణగూర్చి నిర్ణయం తీసుకొనబడుతుంది.

కాంగ్రెసు హైకమాండ్ త్రికరాష్ట్రానికి ఒకే పి-సి-సి ఉండాలని వాంఛిస్తున్నది- కాని ఆంధ్ర-తెలంగాణాల విషయంలో రెండుప్రాంతాలకు ప్రాంతీయ కమిటీలు ఉండాలని వీరి అభ్యర్థులు సమైక్య పి-సి-సికి ఉపాధ్యక్షులుగా ఉండవచ్చునని నిర్ణయించబడినది-

సంస్థాగత ఎన్నికలగూర్చి ఢిల్లీ సమావేశంలో కొన్ని తేదీలు కాంక్రీటుగా నిర్ణయించబడినవని అని పి సి-సిలు తమ స్థానిక అవసరాలకనుగుణంగా సవరించుకొనగలవని శ్రీ సరోత్తమరెడ్డిగారు తెలిపారు.

స్వస్తి శ్రీ హేవళంబినామ

సం చైత్రశు॥7 ఆదివారం 7 4 57 మొదలుకొని చైత్రశు॥15 ఆదివారం 14 4 57వరకు శ్రీ అఖండకోటి భక్త సమాజం వేసవి గాలీపూజలోగల శ్రీ ఆంజనేయ దేవాలయములో శ్రీరుద్రాభిషేక కార్యక్రమము, శ్రీ రామ కల్యాణ మహోత్సవము మరియు శ్రీనరసింహప్రతిష్ఠాపన జరుగబడును.

కార్యక్రమ వివరాలు:- 7-4 57 ఉదయం గం. 7 15 నిమిషములకు శ్రీరుద్రాభిషేక కార్యక్రమం, 8 4-57 మధ్యాహ్నం శ్రీసీతారామ కల్యాణ మహోత్సవము, 9-4 57 భజన, 10 4 57 ఉదయం 10 గంటలకు శ్రీనరసింహ ప్రతిష్ఠాపన సందర్భములో ధాన్యాధివాసము (హవనం) 11-4-57 జలాధివాసము (హవనం) 12-4 57 శయ్యాధివాసము, లింగప్రతిష్ఠాపన (హవనం) సాయంకాలం 4 గంటలకు పూర్ణాహుతి.

13-4-57 భజన (కాళీ సప్తాహ ప్రవచనము) 14 4 57 ఉదయం 6 గంటలకు హనుమాన్ జయంతి, 8 గంటలకు గోపాలకాల్యాణం, తదుపరి వీరలకు అన్నదానము.

జనరల్ ఎన్నికలు

గెలిచిన వ్యక్తులు

[illegible] యంత్రపథకం [illegible] ఏప్రిల్ 4-1957 వరకు [illegible] బడుచున్నవి.

లోకసభకు 27 మంది, శాసన సభలకు 195 మంది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఈసారి జరిగిన రెండవ జనరల్ ఎన్నికలలో లోకసభకు 27 మంది మహిళలు, వివిధరాష్ట్రశాసనసభలకు 195మంది మహిళలు ఎన్నుకోబడినారు- గత ఎన్నికలలో లోకసభకు 21మంది స్త్రీలు రాష్ట్ర శాసన సభలకు 80 మంది ఎన్నుకోబడి ఉండిరి- లోకసభకు ఎన్నుకోబడిన 27 మందిలో 23 మంది మహిళలు కాంగ్రెసు పార్టీకి చెందినవారు, ఇద్దరు కమ్యూనిస్టు పార్టీకి, ఇద్దరు చోటా నాగపూర్ సాంథాల్ పరగణాల జనతా పార్టీకి చెందినవారు-

రాష్ట్ర శాసనసభలకు ఎన్నుకోబడిన వారిలో 179 మంది కాంగ్రెసు పక్షానికి చెందినవారు.

నలుగురు కమ్యూనిస్టుపార్టీ, ఒకరు పీపుల్స్ డెమోక్రాటిక్ ఫ్రంట్, ఇద్దరు చోటా నాగపూర్ సాంథాల్ పరగణాల జనతా పార్టీ, మరొకరు గణతంత్ర పరిషత్, మిగతావారు స్వతంత్రులు-

బీహార్ శాసన సభకు 32 మంది మహిళల ఎన్నికయినారు- అన్ని రాష్ట్రాలకన్నా మహిళల విషయమై ఈ రాష్ట్రం అగ్రగామిగా ఉన్నది- తరువాత మధ్యప్రదేశ్ శాసన సభలో 27 మంది, ఉత్తరప్రదేశ్‌లో 20 మంది, బొంబాయిలో 25, మైసూరులో 13.

శ్రీనగర్‌కు బెవాన్-కృష్ణమీనన్‌ల రాక

శ్రీనగర్, ఏప్రిల్ 6

బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి అరోన్ బెవాన్ మరియు శ్రీ కృష్ణమీనన్ ఇక్కడికి గత రాత్రి జమ్మూ నుండి వచ్చారు. బనిహాల్ వద్ద జమ్మూ కశ్మీరు ముఖ్యమంత్రి వీరికి స్వాగతమిచ్చారు. వీరు ఈ రాష్ట్రపు వివిధ డెవలప్‌మెంటు ప్రాజెక్టుల చూచిన తరువాత కాశ్మీర్ [illegible] తిరిగివెళతారు.

నేడు బెవాన్ మరియు కృష్ణమీనన్ కాశ్మీర్ ప్రధాని బెంట్ ప్రభుత్వ అర్టు ఎంపోరియమ్‌ను చూడబోతున్నారు కాశ్మీర్‌లోని హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు గండర్‌బల్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును చూడగలరు.

యుగోస్లావియా-యు.ఎస్. ఒప్పందం

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 6

శుక్రవారంనాడు యుగోస్లావియా మరియు యునైటెడ్ స్టేట్స్‌ల మధ్య చేసుకోబడిన ఒప్పందాన్ని అనుసరించి యునైటెడ్ స్టేట్సు 135 లక్షల డాలర్లవిలువగల గోధుమను ప్రత్తిని యుగోస్లావియాకు పంపగలదు.

ఈ విధంగా ఇచ్చిన సహాయం ఆదేశ ఆర్థిక అభివృద్ధికి వినియోగపరచబడగలదు. యుగోస్లావియా ఇందుకుగాను వలబడి సంవత్సరాలలో తన నాణెములలో అమెరికా అప్పును తీర్చుతుంది.

పరిపాలనా బాధ్యత తనుస్వీకరించడం సంతోషంగాలేదు

ఒరిస్సా ముఖ్యమంత్రి మెహతాబ్ ప్రకటన

భువనేశ్వర్, ఏప్రిల్ 6

ఒరిస్సాలో మంత్రివర్గ నిర్మాణ బాధ్యతను సంతోషభావంతో తాను స్వీకరింపలేదని అందుకు కొంత కాలపరిమితులు తమ రాష్ట్ర ముఖ్యమంత్రి హరేకృష్ణ మెహతాబ్ తెలియచేశారు.

ప్రజా ఆకాంక్షలకనుగుణంగా పరిపాలనా బాధ్యతను నిర్వహించడానికి ఓటర్లు ఏ ఒక్క పార్టీని నిర్దిష్టంగా గుర్తించలేకపోవడం, కాంగ్రెస్ ఎక్కువ సంఖ్యాబలంతో ఈ ఎన్నికలలో రావడంవల్లను ఇతర పక్షాలు కలసి సమైక్యంగా నిలబడగల ప్రభుత్వాన్ని ఏర్పరచే స్థితిలో లేకపోవడంవల్లనూ తాను కట్టుబడ్డాక ఈ బాధ్యతను గ్రహించానని వివరించారు. కాంగ్రెసుకు శాసనసభలో ఇతర పక్షాలు గూర్చి పులు మరియు వ్యక్తులవల్ల సహకారం లభిస్తున్నదని అందువల్లనే ఇందుకు సాహసించవలసి వచ్చిందని అన్నారు వీరు. ఒరిస్సాలో ప్రభుత్వాన్ని కుదిర్చడం చేయవలసి ఉన్నది. రెండవ ప్రణాళికను విజయవంతంగా అమలుజరుపవలి. ఈ రెండు విషయాలపై ఎట్టి రాజకీయ విభేదాలకు తావు లేదు. ప్రతిపక్షం వీరి పరిస్కారంలో సహకరించాలని కోరుతానని అని మెహతాబ్ తెలిపారు.

బ్రిటన్‌కు ఇండోనేషియా ఆక్షేపణ

లండన్, ఏప్రిల్ 6

పసిఫిక్ మహాసముద్రంలో ఈ పక్షే నెలయందు బ్రిటిష్ అణు సాయుధపాటవ పరీక్షల జరుగనుండటాన్ని ఇండోనేషియా తీవ్రంగా ఆక్షేపించినది. బ్రిటిష్ హైకమీషనర్ కార్యదర్శి సెల్విన్‌లాయిడ్‌కు అందచేసిన ఒక నోటులో ఇక్కడి ఇండోనేషియా రాయబారి జాకుమారియో తమ ప్రభుత్వ ఆక్షేపణను తెలియపరచారు- క్రిస్టమస్ దీవులలో జరిపే ఈ ప్రయోగాలవల్ల రేడియో ఆక్టివ్ భూ వాతావరణంలో మిశ్రితమై ఇండోనేషియాకు వ్యాపించి ప్రమాదాన్ని తెచ్చి పెట్టవచ్చునని ఇందు సూచింపబడినది.

వన్యమృగాల సంరక్షణ

ఆంధ్రప్రదేశ్ లోని అడవులందు

కర్నూలు, ఏప్రిల్ 6

రాష్ట్రపు అడవులందుగల మృగాలకు రక్షణను చేపడుటంవలన అవి పూర్తిగా నిర్వంశమయ్యే పరిస్థితి నుండి కాపాడుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తనదృష్టిని తీసుకొని ఉద్దేశిస్తున్నది- వన్యమృగాల పరిరక్షణకై పూర్వ హైదరాబాదు ప్రభుత్వం ఒక బిల్లును సిద్ధంచేసి ఉండెను. అది సవరించబడి శాసనసభముందుకు అభయ పత్రంగాలలో అమలుకై తీసుకొని రాబడగలదని చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు రాయ్ దౌలత్ రాయ్ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

జనవరిలో బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

1957 జనవరిలో ఇండియాలో 3 637,151 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది.

సమీక్షా కాలంలో బొగ్గు గనులనుండి 3,1 6,528 టన్నుల బొగ్గు రవాణా చేయబడింది; గనుల వద్ద 2,730,298 టన్నుల బొగ్గు నిలవ ఉంది

విదేశీయ పాత్రికేయులకు ఆహ్వానం

హైద్రాబాద్, ఏప్రిల్ 7న శేషగిరి రావు, జరుగనున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ సంకల్పాన ఆరోగ్య శాఖా మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృత్‌కౌర్ కింద విధంగా సందేశం జారీచేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆహార వ్యవసాయ సంస్థ ఈ విదేశ ప్రపంచ ఆరోగ్య మహోత్సవ సందర్భంగా ఆహారోత్పత్తి సంబంధించిన విషయాలకు ప్రాముఖ్యత నివ్వడానికి నిశ్చయించడం మనకు ఒక వ్యక్తియోగ్యం, ఒకవేళ ఇం యోగ్యం, లేదా ఒకజాతియోగ్యం ఆరోగ్యం జారి శరీర పోషణమీద ఆధారపడి ఉంటుంది- ఇండియా వంటి పేద దేశంలో ప్రజాసామాన్యానికి తగినంత ఆహారం లభ్యం కావడంలేదు అంతేకాక లభ్యమైన ఆహారంకూడా సద్వినియోగ పరచబడడంలేదు ఈ సమస్యను ఆర్థిక దృష్ట్యా, ఆహార పదార్థాల పారిశుద్ధ్యం దృష్ట్యా, విద్యా విషయక దృష్టిపథంనుండి పరిష్కరించవలసి ఉంటుంది. దేశంలోని యువకులకు రేపటులకు పరిపాలన ఆధారం లభించేటట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిది ఆహార పదార్థాలలో పాలు ముఖ్యమైనవి. కాని దురదృష్ట వశాత్తు అవి కొరకగా ఉన్నాయి. పశువులే గాని ఇతరులు తగినన్ని పాలు సంపన్నులు గల ఆహారాన్ని కొనుగోలు చేయలేరు. ఆహార పదార్థాలలోని పుష్టికరమైన భాగములు చెడిపోకుండా, వాటిని భద్రపరచడం ఎలాగో కాలాన్నుండి తెలియదు- కాబట్టి ఈ విషయంలో సర్వతోముఖంగా ఉద్యమాన్ని సాగించవలసి ఉంది.

ఈ విధాన జరపబడే కార్యక్రమం జయప్రదం కావాలని ఆశించిస్తున్నాను.

అణ్వాయుధాలు

నిర్నష్ట పరోపా తదితర రాజ్యాలకు నష్టకారి అని బ్రిటిష్ ప్రధాని

లండన్, ఏప్రిల్ 6

[illegible] నిర్నష్టపర్చ బడిన పరోపా మరియు ఇతర ప్రజాస్వామిక రాజ్యాలు సోవియట్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి జనవనరి [illegible] బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ గమనించారని పార్లమెంటు సభ్యులకు తెలియచేశారు.

పశ్చిమదిక్కులో మాట్లాడుతూ, అణు ఆయుధాలు ఎంతవరకు దేశరక్షణకు సమర్థవంతమైనవో తాను గ్రహించాడాని [illegible] కాలంనుండి నా గరిక [illegible] రక్షించ బడవలసినదేనని అన్నారు అయితే ఈ ఆయుధాలు నిర్నష్టపరచబడితే ప్రపంచ దేశం చేయాల్సిన పని మిత్ర పరచవలసి ఉన్నదని అన్నారు.

రాజ్యసభకు ఉప ఎన్నిక- ఒక వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 6

ఆచార్య జి- రంగా లోకసభకు ఎన్నిక కావడంతో రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడిన స్థానాలలో ఒక ఖాళీ ఏర్పడింది- కనుక ఈ స్థానాన్ని భర్తీ చేయడానికై 1957 ఏప్రిల్ 25 వ తేదీన ఉపఎన్నిక జరుగుతుంది-

రాజ్యసభ సభ్యుడుగా ఆచార్య జి- రంగా తన సభ్యత్వాన్ని కొనసాగించినట్లయితే 1956 ఏప్రిల్ 2వ తేదీ అమలు సభ్యత్వపు గడువు సమాప్తమవుతుంది- కాబట్టి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు జరిగిన సభ్యులంతే పై ఖాళీస్థానానికై ఎన్నిక చేయబడే సభ్యుడి సభ్యత్వం గడువు కూడా 1956 ఏప్రిల్ 2వ తేదీన పూర్తికాగలదని అంతేకాక ఉప ఎన్నిక ఫలితం ప్రకటించిన తేదీ అనాయతు అవు సంవత్సరాల తత్వాకనే అతడి సభ్యత్వం రద్దు కావడం జరుగదని ప్రభుత్వం స్పష్టం చేయదలచింది-

శ్రీసీతారాములవారి కల్యాణం

జరుగుతున్నది

[illegible] పిర్యాదుపల్లి [illegible] స్వామివారి దేవాలయంలో చైత్ర శుద్ధ మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మహా వైభవంగా జరుగుతున్నది

ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలు

శ్రీకళా వెంకటరావు రేడియో ఉపన్యాసం

స్థిరమైన అభ్యుదయకరమైన సమర్థవంతమైన వ్యావసాయికవ్యవస్థను నిర్మించే ఉద్దేశంతో భూమికి సంబంధించిన వివిధ హక్కులను, ప్రయోజనాలను క్రమబద్ధము చేయుటకై తన పెట్టబడిన చర్యల సమూహమును సర్వసాధారణంగా భూ సంస్కరణలు అంటున్నాం. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నిర్దేశింపబడిన భూసంస్కరణల ప్రాథమిక లక్ష్యాలు రెండు ప్రయోజనాల సాధనను లక్ష్యిస్తున్నవి "మొదటిది ప్రస్తుత వ్యావసాయిక వ్యవస్థయొక్క స్వభావాన్ని పురస్కరించుకుని వ్యవసాయోత్పత్తులకు కలుగుతున్న ప్రతిబంధకాల నివారణ రెండవది సాధ్యమైనంతత్వరితగతిలో ఉత్పత్తికి సంబంధించిన శక్తి సామర్థ్యాలతో ఉన్నత స్థాయి అందుకోగలిగిన వ్యవసాయ ఆర్థిక విధానాన్ని నిర్మించుకోటానికి అవసరమైన పరిస్థితులను కల్పించుకొనుట" భూసంస్కరణల విధానంయొక్క లక్ష్యాన్నిగురించి సురోక సందర్భంలో యీ విధంగా నిర్వచించబడింది "భూమి, నీరు, శ్రమ, శక్తి, పశుసంపద, పెట్టుబడి మొదలైన ప్రధాన సాధనాలను మొత్తం జనాభాలో ముఖ్యంగా వ్యవసాయముపై ఆధారపడినవారిలో నిరంతర సమృద్ధి, సంతృప్తి కలిగే విధానంగా వీలైనంతవరకు వినియోగించుకొనుట"

2 భారత దేశం ప్రధానంగా వ్యావసాయిక దేశం; ఆంధ్రప్రదేశ్ కూడా వ్యావసాయిక రాష్ట్రమే. రాష్ట్రజనాభా 310 లక్షలకుగాను 210 లక్షల మంది, అంటే సూటికి సుమారు 70 వంతులు, తమ జీవనోపాధికొరకు ప్రధానంగా వ్యవసాయవృత్తిమీద ఆధారపడి ఉన్నారు. రాష్ట్రంలో పంట పండే మొత్తం విస్తీర్ణం 1101 లక్షల ఎకరాలు రాష్ట్రములో వ్యవసాయము ప్రధానమైన వృత్తిఅని, ప్రజల ప్రధాన జీవనోపాధి అనేవిషయాన్ని యీసంఖ్యలు స్పష్టంచేస్తున్నవి కాగా వ్యవసాయం యింత ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తున్న రాష్ట్రం జీవితంలో భూసంస్కరణల ప్రత్యేక ప్రాధాన్యాన్నిగురించి వేరుగా వివరింపనక్కరలేదు

3 పైన పేర్కొనబడిన సాధారణ లక్ష్యాలదృష్ట్యా భూసంస్కరణలకు సంబంధించిన వివిధ చర్యలను గురించి ప్రణాళికా సంఘం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అనేక సిఫార్సులు చేసింది ముఖ్య దళారుల నిర్మూలన కవుళ్ళను క్రమబద్ధం చేయుట, కౌలుదార్లకు, కవులు కౌలుపరిమితి గురించి సెక్యూరిటీ, కమతాలకు గరిష్ఠస్థాయి నిర్ణయం, ప్రభుత్వం భూములను నిర్వహించుట మొదలైనవి యీ సిఫార్సులలో ముఖ్యమైనవి దేశవ్యాప్తంగా యీ చర్యలు తీసుకొనుటలో అవలంబించవలసిన సూత్రాలమస్థూలంగా సూచించటానికి మాత్రమే ప్రణాళికాసంఘం వారి సిఫార్సులు పరిమితమై, ఆయా చర్యలను వివిధ రాష్ట్రాలలోని స్థానిక పరిస్థితులు అవసరాలదృష్ట్యా ఆయా ప్రాంతాలలో అమలుపరచే సందర్భంలో అనుసరించదగిన వివరాలను గురించిన నిర్ణయం రాష్ట్రాలకే వదలివేయబడింది

4 ప్రస్తుతఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో ఇప్పటి వరకు ఆయా సమయాలలో భూసంస్కరణలు అమలుపరచే సందర్భంలో తీసుకోబడిన చర్యలను వివరించే ముందుగా, రాష్ట్రంలో భూమి యాజమాన్యము, వ్యవసాయము మొదలైనవాటికి సంబంధించి అమల్లోఉన్న యథార్థ పరిస్థితులను పరిశీలించటం అవసరం ఇంతకు పూర్వం ఇటువంటి విషయాలలో అవసరమైన వివరాలు సులభంగా లభించేవి కావు ప్రణాళికా సంఘం నూతనపై 1955లో పూర్వపు ఆంధ్ర రాష్ట్రంలో భూకమతాలు, వ్యవసాయ పరిస్థితులకు సంబంధించిన సంఖ్యావివరాలు సేకరించబడినవి ఆ సందర్భంగా వివిధ కమతాల ప్రమాణము విస్తీర్ణము, అందులో కౌళ్ళకు యివ్వబడిన విస్తీర్ణము, భూఖాయుండులే వ్యవసాయంచేస్తున్న విస్తీర్ణము మొదలైన వివరాలు సేకరించబడి "స్టాండర్డు యకరం" అనే ప్రమాణములో అవన్నీ లెక్కించబడినవి. ఈ లెక్కల ప్రకారం, అన్నివిధాల కమతాలలోగల 7 లక్షల స్టాండర్డు యకరాలకుగాను, 7 లక్షల స్టాండర్డు ఎకరాలు లేక మొత్తంలో 9 శాతం మాత్రమే కౌలుక్రిందవున్నట్లు తెలుస్తున్నది అంటే భూమిలో అత్యధిక భాగం భూఖాయుండులే వ్యవసాయం చేసుకుంటున్నారన్నమాట అంతేకాక యీ లెక్కలవల్ల శేలిన మరొక అంశమేమంటే భూఖాయుండులలో చాలాభాగంతక్కువభూవసతి కలిగిన వారే పది స్టాండర్డు యకరాలకు మించని కమతాలసంఖ్యలో 90 శాతం వరకు, మొత్తం భూమి విస్తీర్ణంలో 60 శాతంవరకు ఉన్నవి పోతే 30 స్టాండర్డు యకరాలకుమించిన కమతాలు, మొత్తం కమతాల సంఖ్యలో ఒక శాతం మాత్రమే అవి మొత్తం భూమి విస్తీర్ణంలో 13 శాతంవరకుఉన్నవి దాదాపు ఇదేపద్ధతులమీద ఉన్నుడి హైదరాబాదు రాష్ట్రంలో కూడా లెక్కలు సేకరించబడినవి ఈలెక్కల ప్రకారం తెలంగాణా ప్రాంతాలలో కౌలుభూమి, మొత్తంభూమి విస్తీర్ణములో 16 శాతం అంటే ఆంధ్ర ప్రాంతంలోకంటే ఎక్కువే. అయినా యీప్రాంతంలో కూడా భూమి విస్తీర్ణంలో అధిక భాగం సొంతవ్యవసాయంక్రిందనే సాగుచేయబడుతున్నది ఈ తెలంగాణా ప్రాంతంలో కూడా భూఖాయుండులలో అధిక సంఖ్యాకులు కొద్ది భూవసతికలవారే. ఇక్కడి మొత్తం కమతాలలో 93 శాతం సంవత్సరానికి రు 800 లేక అంతకు తక్కువ ఆదాయాన్ని మాత్రమే సమకూర్చగలిగినటువంటివి ఈ సంఖ్యల వివరాల పరిశీలనవల్ల మన రాష్ట్రంలో సొంత వ్యవసాయం చేసుకునే రైతులు ఎక్కువగా ఉన్నట్లు స్పష్టపడుతున్నది ఇది మనరాష్ట్రంలోని వ్యావసాయిక వ్యవస్థయొక్క స్థూలస్వరూపం

5 ఉన్నుడి మద్రాసురాష్ట్రంలో భూసంస్కరణలకు సంబంధించి తీసుకోబడిన చర్యలన్నీ చాల వరకు రైత్వారీ పద్ధతి అమలులోలేని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైనవి 1908 లో ఎస్టేట్ల భూమిపట్టం చేయబడింది ఈ పట్టం ఎస్టేట్లలోని భూఖాయుండులకూ, కౌలుదార్లకూ మధ్యగల సంబంధాలను క్రమబద్ధం చేయుటకై ఉద్దేశింపబడింది 1936 లోనూ, మళ్ళీ 1945 లోనూ, మరికొన్ని తరగతుల యీనాం గ్రామాలకుకూడా వర్తించేవిధంగా 'ఎస్టేటు' పదనిర్వచనం విశాలం చేయబడింది స్వాతంత్ర్య సాధన అనంతరం యీ మధ్యరకపు మెన్యారు గ్రామాలకు సంబంధించిన భూసంస్కరణ చర్యలు త్వరితగతిలో తీసుకోబడినవి. శిస్తు తగ్గింపు చట్టము, ఎస్టేట్ల రద్దు చట్టము యీ ఉద్దేశముతోనే చేయబడినవి ఇందులో మొదటి చట్టం ననుసరించి ఎస్టేటు గ్రామాల రైతులు చెల్లించే శిస్తులు, పరిసర ప్రాంతాలలో రైత్వారీ విధానము అమల్లోగల గ్రామాలలోని స్థాయికి తగ్గించటానికి ఉద్దేశింపబడింది పోతే రెండవ చట్టము జమీందారీలను పూర్తిగానూ, యీనాం ఎస్టేట్లను చాలా వరకు రద్దు చేసి, వాటిని రైత్వారీ పద్ధతిలోనికి మార్చుటకు ఉద్దేశింపబడినది- ఈ చట్టములు చేయుటవల్ల వేలాది ఎస్టేటు రైతులు భూఖాయుండులకు అధిక శిస్తు చెల్లించవలసిన అవసరం పోయి, రైత్వారీ గ్రామాల రైతుల స్థాయిలోనికి చేర్చబడినారు ప్రస్తుతం వారందరూ మామూలు రైత్వారీ రేట్లనే ప్రభుత్వానికి చెల్లించవలసి వుంటుంది

6 మధ్యదళారీ వ్యవస్థను రూపుమాపి, రాష్ట్రమంతటా ఒకే విధమైన వ్యవసాయ పరిస్థితులను ఏర్పరచే కృషిలో యిటీవలనే రెండు చట్టములు- 1956 సంవత్సరపు మద్రాసు ఎస్టేటు భూముల ఆంధ్ర నవరణ చట్టం, 1956 సంవత్సరపు ఆంధ్ర యీనాముల రద్దు, రైత్వారీలోనికి మార్పు చట్టం- చేయుట ద్వారా మరొక మెట్టు ముందుకు పోవడం జరిగింది- మొదటి చట్టం ద్వారా, ఎస్టేటు పదనిర్వచనమును విపులీకరించి, కొన్ని తరహాల మార్జినక యీనాములు కూడా చేరునట్లు చేయబడి వాటికి కూడా శిస్తు తగ్గింపు చట్టం అమలుపరిచే అవకాశం కల్పించబడింది కొంత వరకు ఎస్టేట్ల రద్దు చట్టం కూడా వాటికి వర్తించే అవకాశం కూడా కలిగింది రెండవ చట్టంద్వారా, ఎస్టేటుకాని అన్ని యీనాములను రద్దుచేసి, వాటిని రైత్వారీ విధానము క్రిందికి మార్చుట జరిగినది ఇప్పటికీ ఎస్టేట్ల రద్దు చట్టంక్రిందికిరాని కొన్ని తరహాల యీనాములనుకూడా రద్దు చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది ఇదికూడా జరిగితే ఆంధ్ర ప్రాంతంలో మధ్య దళారీ వ్యవస్థ పూర్తిగా రద్దు అయినట్లే.

7 పైన పేర్కొనబడిన చర్యలన్నీ జమీందార్లకూ, కొన్ని యీనాము ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తున్నవి కాని రైత్వారీ ప్రాంతాలలోని భూఖాయుండులకూ, కౌలుదార్లకుమధ్యగల సంబంధాలను గురించి శాసనాలేమీ చేయబడలేదు ఇప్పటివరకూ యీ సంబంధాలు, ఆచారాలు, అలవాట్లు, అగ్రిమెంట్లు కాంట్రాక్టులద్వారానేనిర్వహింపబడుతున్నవి- ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన కొన్ని నెలల తర్వాత భూసంస్కరణల సమస్యను యితర విషయాలను ప్రస్తుతపరిస్థితులు, అవసరాలదృష్ట్యా పరిశీలించి, వాటిని గురించి తగు సలహాలు యిచ్చే నిమిత్తం డాక్టర్ లక్కరాజు సుబ్బారావు అధ్యక్షతక్రింద ఒక భూసంస్కరణల సంఘాన్ని ప్రభుత్వం నియమించింది- 1955 చివరలో యీ సంఘం వారు తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు- ఈ నివేదికలో భూసంస్కరణలకు, దానికి సంబంధించిన యితర విషయాలమీద అనేక సిఫార్సులు చేయబడినవి- నివేదికను జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం, కౌలు వ్యవహారాల సంస్కరణలకు సంబంధించిన శాసనాలు మొదట్లో కూడా భూఖాయుండులలో అధిక సంఖ్యాకులు కొద్ది భూవసతికలవారే. ఇక్కడి మొత్తం కమతాలలో 93 శాతం సంవత్సరానికి రు 800 లేక అంతకు తక్కువ ఆదాయాన్ని మాత్రమే సమకూర్చగలిగినటువంటివి ఈ సంఖ్యల వివరాల పరిశీలనవల్ల మన రాష్ట్రంలో సొంత వ్యవసాయం చేసుకునే రైతులు ఎక్కువగా ఉన్నట్లు స్పష్టపడుతున్నది ఇది మనరాష్ట్రంలోని వ్యావసాయిక వ్యవస్థయొక్క స్థూలస్వరూపం

5 ఉన్నుడి మద్రాసురాష్ట్రంలో భూసంస్కరణలకు సంబంధించి తీసుకోబడిన చర్యలన్నీ చాల వరకు రైత్వారీ పద్ధతి అమలులోలేని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైనవి 1908 లో ఎస్టేట్ల భూమిపట్టం చేయబడింది ఈ పట్టం ఎస్టేట్లలోని భూఖాయుండులకూ, కౌలుదార్లకూ మధ్యగల సంబంధాలను క్రమబద్ధం చేయుటకై ఉద్దేశింపబడింది 1936 లోనూ, మళ్ళీ 1945 లోనూ, మరికొన్ని తరగతుల యీనాం గ్రామాలకుకూడా వర్తించేవిధంగా 'ఎస్టేటు' పదనిర్వచనం విశాలం చేయబడింది స్వాతంత్ర్య సాధన అనంతరం యీ మధ్యరకపు మెన్యారు గ్రామాలకు సంబంధించిన భూసంస్కరణ చర్యలు త్వరితగతిలో తీసుకోబడినవి. శిస్తు తగ్గింపు చట్టము, ఎస్టేట్ల రద్దు చట్టము యీ ఉద్దేశముతోనే చేయబడినవి ఇందులో మొదటి చట్టం ననుసరించి ఎస్టేటు గ్రామాల రైతులు చెల్లించే శిస్తులు, పరిసర ప్రాంతాలలో రైత్వారీ విధానము అమల్లోగల గ్రామాలలోని స్థాయికి తగ్గించటానికి ఉద్దేశింపబడింది పోతే రెండవ చట్టము జమీందారీలను పూర్తిగానూ, యీనాం ఎస్టేట్లను చాలా వరకు రద్దు చేసి, వాటిని రైత్వారీ పద్ధతిలోనికి మార్చుటకు ఉద్దేశింపబడినది- ఈ చట్టములు చేయుటవల్ల వేలాది ఎస్టేటు రైతులు భూఖాయుండులకు అధిక శిస్తు చెల్లించవలసిన అవసరం పోయి, రైత్వారీ గ్రామాల రైతుల స్థాయిలోనికి చేర్చబడినారు ప్రస్తుతం వారందరూ మామూలు రైత్వారీ రేట్లనే ప్రభుత్వానికి చెల్లించవలసి వుంటుంది

6 మధ్యదళారీ వ్యవస్థను రూపుమాపి, రాష్ట్రమంతటా ఒకే విధమైన వ్యవసాయ పరిస్థితులను ఏర్పరచే కృషిలో యిటీవలనే రెండు చట్టములు- 1956 సంవత్సరపు మద్రాసు ఎస్టేటు భూముల ఆంధ్ర నవరణ చట్టం, 1956 సంవత్సరపు ఆంధ్ర యీనాముల రద్దు, రైత్వారీలోనికి మార్పు చట్టం- చేయుట ద్వారా మరొక మెట్టు ముందుకు పోవడం జరిగింది- మొదటి చట్టం ద్వారా, ఎస్టేటు పదనిర్వచనమును విపులీకరించి, కొన్ని తరహాల మార్జినక యీనాములు కూడా చేరునట్లు చేయబడి వాటికి కూడా శిస్తు తగ్గింపు చట్టం అమలుపరిచే అవకాశం కల్పించబడింది కొంత వరకు ఎస్టేట్ల రద్దు చట్టం కూడా వాటికి వర్తించే అవకాశం కూడా కలిగింది రెండవ చట్టంద్వారా, ఎస్టేటుకాని అన్ని యీనాములను రద్దుచేసి, వాటిని రైత్వారీ విధానము క్రిందికి మార్చుట జరిగినది ఇప్పటికీ ఎస్టేట్ల రద్దు చట్టంక్రిందికిరాని కొన్ని తరహాల యీనాములనుకూడా రద్దు చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది ఇదికూడా జరిగితే ఆంధ్ర ప్రాంతంలో మధ్య దళారీ వ్యవస్థ పూర్తిగా రద్దు అయినట్లే.

7 పైన పేర్కొనబడిన చర్యలన్నీ జమీందార్లకూ, కొన్ని యీనాము ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తున్నవి కాని రైత్వారీ ప్రాంతాలలోని భూఖాయుండులకూ, కౌలుదార్లకుమధ్యగల సంబంధాలను గురించి శాసనాలేమీ చేయబడలేదు ఇప్పటివరకూ యీ సంబంధాలు, ఆచారాలు, అలవాట్లు, అగ్రిమెంట్లు కాంట్రాక్టులద్వారానేనిర్వహింపబడుతున్నవి- ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన కొన్ని నెలల తర్వాత భూసంస్కరణల సమస్యను యితర విషయాలను ప్రస్తుతపరిస్థితులు, అవసరాలదృష్ట్యా పరిశీలించి, వాటిని గురించి తగు సలహాలు యిచ్చే నిమిత్తం డాక్టర్ లక్కరాజు సుబ్బారావు అధ్యక్షతక్రింద ఒక భూసంస్కరణల సంఘాన్ని ప్రభుత్వం నియమించింది- 1955 చివరలో యీ సంఘం వారు తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు- ఈ నివేదికలో భూసంస్కరణలకు, దానికి సంబంధించిన యితర విషయాలమీద అనేక సిఫార్సులు చేయబడినవి- నివేదికను జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం, కౌలు వ్యవహారాల సంస్కరణలకు సంబంధించిన శాసనాలు మొదట్లో చేయబడాలని ప్రభుత్వం నిశ్చయించింది- తత్ఫలితంగా ఆంధ్ర టెనన్సీ చట్టము చేయబడింది- ఈ చట్టం ముఖ్యంగా కౌలుదార్లు భూఖాయుండులకు చెల్లించవలసిన కౌలు మొత్తములను క్రమబద్ధము చేయుటకునూ, వ్యవసాయ కార్యక్రమానికు ఒక కనీస కౌల పరిమితి నిర్ణయించవలసినదనూ ఉద్దేశించబడింది- భూమినిబట్టి- పైరునబట్టి మొత్తం పంటలో 28 1/3 నుండి 50 శాతము వరకు గల గరిష్ఠ రేట్లు నిర్ణయించబడినవి అంతేగాక ప్రస్తుత కౌళ్ళు మూడేండ్లకు తక్కువ కాకుండా అమల్లో వుండాలనీ, ఇకముందు కౌలుకు యిచ్చే భూముల కౌళ్ళు కనీసం 6 సంవత్సరాల పరిమితి వరకు ఉండాలనీ శాసనము చేయబడినది- ఈ చర్యలవల్ల కౌలుదార్లకు చాలా ప్రయోజనాలు కల్గుతున్నవి- అంతేకాకుండా వారికి' భూఖాయుండులకు మధ్య ఉండే సంబంధాలను పటిష్ఠమైన పద్ధతిలో నిర్మించడానికికూడా యీ చర్యలు దోహదం చేయగలుగుతున్నవి

8. ఉన్నుడి హైదరాబాదురాష్ట్రములో, రాష్ట్ర విచ్ఛిత్తికి పూర్వము అనేక భూసంస్కరణ చర్యలు అమలుపరచబడినవి- జాగీర్లు, యీనాములరద్దు కౌలు మొత్తాలను క్రమబద్ధముచేయుట, కౌలుదార్లకు స్వాధీన హక్కుల ప్రదానం గరిష్ఠ ప్రమాణాల విధింపు, భూమి చిన్న చిన్న ముక్కలుకాకుండా నిరోధించుట, కమతాల ప్రమాణీకరణమొదలైనవి- సదరు చర్యలలో ముఖ్యమైనవి- వీటిలో కొన్ని చర్యలు రాష్ట్రమంతటికీ వర్తిస్తుండగా కమతాల గరిష్ఠ ప్రమాణాల విధింపువంటి మరికొన్ని చర్యలు ప్రస్తుతానికి రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై అమలు జరుగుతున్నవి-

9 భూసంస్కరణ విషయంలో మరికొన్ని చర్యలు తీసుకునే విషయం ప్రభుత్వం ఆలోచనలో వున్నది- ఈ చర్యలు తీసుకొనుటలో ఇంతకు పూర్వం వ్యవసాయానికి సంబంధించి సేకరించబడిన సంఖ్యా వివరాలు చాలావరకు సహాయకారులవుతవి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక వచ్చే 5 ఏండ్ల కాలంలో వ్యవసాయ ఉత్పత్తి చాలా ఎక్కువ చేయాలని లక్ష్యిస్తున్నది- భూ సంస్కరణలు ఏవి చేసినా యీ దృష్టితోనే చేయవలసి వుంటుంది- ఈ అధికోత్పత్తి, ప్రణాళికా విజయానికి అత్యవసరం అందువల్ల ఉత్పత్తిని అధికము చేయుటకై కావలసిన ఉత్సాహాన్ని రేకెత్తించవలసి ఉంటుంది అందువల్ల భూసంస్కరణలు, భూమిపై హక్కు, ప్రయోజనాలను న్యాయదృష్టితో క్రమపరచడమే కాకుండా, వ్యవసాయోత్పత్తులను అధికము చేసే ఉత్సాహాన్నికూడా సమకూర్చే స్వభావాన్ని కలిగిఉండాలి- ప్రణాళిక సంఘంవారు సూచించినట్లు, యీ విషయంలో రెండు ప్రధాన అంశాలు యిమిడిఉన్నవి- ఒకటి "వ్యవసాయోత్పత్తుల దృక్పథం", రెండు "భూమిమీద వివిధ వర్గాలకు గల హక్కులు, ప్రయోజనాలతో కూడిన దృక్పథం". "ఈ రెండు దృక్పథాల మధ్య సూత్రసంబంధమైన సంఘర్షణ లేకపోయిననూ, రెంటికీ సమాన ప్రాధాన్యము, సమన్వయము కల్పించగల చర్యల వల్లనే భూసంస్కరణల పథకాలు ఫలవంతము అవుతవి"

(ఆలిండియా రేడియో సౌజన్యంతో)

గ్రామ ప్రాంతాలలో మహిళా, శిశు సంక్షేమ సౌకర్యాలు

గ్రామీణ ప్రాంతాలలో మహిళా, శిశు సంక్షేమ సౌకర్యాల పరిధి యింకముందు మరింత విస్తృతం చేయబడుతుంది కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి వారి సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులను, సమాజాభివృద్ధి బ్లాకులలోని కార్యక్రమాలను పూర్తిగా సమన్వయ పరచునప్పుడు, పూర్వంకన్నా ఎంతో ఎక్కువమంది మహిళలకు, శిశువులకు వీటివల్ల ప్రయోజనాలుకల్గించగలవు ఈరెండు రకాల కార్యక్రమాలను సమన్వయ పరచాలని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి, సమాజాభివృద్ధి కేంద్రసంఘం సంయుక్తంగా అంగీకరించిన విషయమే ఈ నూతన వ్యవస్థ తాలూకు వివరాలు అనతికాలంలోనే నిర్ణయించబడతాయి

సమాజాభివృద్ధి బ్లాకులలో అధికాహారోత్పత్తి, లఘుకుటీర పరిశ్రమల అభివృద్ధి, సహకార సంఘాలు- వీటికి సంబంధించిన కార్యక్రమాలు ముఖ్యంగా నిర్వహించబడుతున్నాయి గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక సౌష్ఠవం ఏర్పడాలంటే ఈ రంగాలలో అభివృద్ధిని సాధించడం అత్యావశ్యకం భారత ప్రభుత్వం ద్వితీయ ప్రణాళికక్రింద నిర్దేశించిన కొత్త అధికాహారోత్పత్తి లక్ష్యాల దృష్ట్యాపై కార్యక్రమాలకు మరింత ప్రాముఖ్యం ఏర్పడింది అయితే దేశం ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలంటే ముందుబలీయమైన సాంఘిక సంక్షేమ ప్రాతిపదిక చేయడం అవసరం అట్టి ప్రాతిపదికను నిర్మించడమే కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి వారి గ్రామీణ కార్యక్రమాలకు ముఖ్యలక్ష్యంగా ఉంటూ వచ్చింది గడచిన 3 ఏళ్ళలో సాంఘిక సంక్షేమ మండలివారు యిందు నిమిత్తం 400 సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులను నెలకొల్పడం జరిగింది 25 గ్రామాలకు కలిపి ఒక ప్రాజెక్టు చొప్పున ఏర్పాటు చేయడంవల్ల మొత్తం ఈ నాలుగు వందల ప్రాజెక్టులకిందకి 10,000 గ్రామాలువచ్చాయి

మహిళా సంక్షేమ కార్యకర్తలు

భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలను ఆర్థికంగా, సాంఘికంగా, తదితర విధాలుగా, ఒక్కమాటలో చెప్పాలంటే సర్వతోముఖంగా అభివృద్ధి చెయ్యడమే సమాజాభివృద్ధి కార్యక్రమాల ప్రధానాశయం అందువల్ల సమాజాభివృద్ధి పథకాలలో సాంఘిక విద్యా కార్యక్రమాలు ముఖ్యమైన అంతర్భాగాలు అయితే గ్రామీణ మహిళలలో విద్యావ్యాప్తి చెయ్యాలనీ, గృహ నిర్వహణ, శిశుపోషణ, పారిశుద్ధ్యం మొదలైన విషయాలను గురించి వారి నవ్యమైన అభిప్రాయాలను కలుగజేయాలన్నా, అందుకు మహిళా కార్యకర్తలే అర్హులు, అధికారులు మహిళలకు ఈ విషయాలు నేర్పడంలో ప్రత్యేకమైన విధానాలు అవలంబించాలనే విషయం అలా ఉంచి, మహిళల ద్వారానే, ఆ కార్యక్రమాలను నిర్వహించడం యుక్తం గ్రామ సేవికల యొక్క, వృత్తి సహాయకురాండ్రయొక్క, మంత్రసానులయొక్క కృషి ఫలితంగా గడచిన 3 ఏళ్ళలో గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది మహిళలకు సంక్షేమ సౌకర్యాలు లభ్యమయినాయి పైన పేర్కొన్న సమన్వయిత పథకంకింద సమాజాభివృద్ధి బ్లాకులలోని మహిళలకు విద్యాబోధన సౌకర్యాలు, వృత్తులలోనూ, గృహనిర్వహణలోనూ శిక్షణ సౌకర్యాలు ఏర్పాటు చేయడమే కాకుండా, శిశువులకు "బల్వాడీ", పూర్వ ప్రాథమిక సంఘంవారు సూచించినట్లు, యీ విషయంలో రెండు ప్రధాన అంశాలు యిమిడిఉన్నవి- ఒకటి "వ్యవసాయోత్పత్తుల దృక్పథం", రెండు "భూమిమీద వివిధ వర్గాలకు గల హక్కులు, ప్రయోజనాలతో కూడిన దృక్పథం". "ఈ రెండు దృక్పథాల మధ్య సూత్రసంబంధమైన సంఘర్షణ లేకపోయిననూ, రెంటికీ సమాన ప్రాధాన్యము, సమన్వయము కల్పించగల చర్యల వల్లనే భూసంస్కరణల పథకాలు ఫలవంతము అవుతవి"

(ఆలిండియా రేడియో సౌజన్యంతో)

గ్రామంలోని జనాభాకు ఆయా సంక్షేమ సౌకర్యాలలో అధమం ఏదో ఒక సౌకర్యమైనా లభ్యమయ్యేటట్టు చూడవచ్చును ఒక గ్రామంలో ప్రాథమిక సాంఘిక విద్యాకార్యక్రమాలు అమలు జరుపబడవచ్చును మరో గ్రామంలో వృత్తులలోగాని, గృహనిర్వహణలోగాని శిక్షణ యివ్వబడవచ్చును యింకో గ్రామంలో మాతా శిశు సంక్షేమ సౌకర్యాలు ఏర్పాటు చేయబడవచ్చును ఈ విధముగా ప్రాజెక్టు ప్రాంతంలోని అన్ని గ్రామాలకు సంక్షేమ కార్యక్రమాలు సమంగా పంపకం చేయబడతాయి

భారతద్వితీయపంచవర్ష ప్రణాళికకు తోడ్పాటు

బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్య డైరెక్టరు జనరల్ సర్ నార్మన్ కిప్పింగ్‌గారు ప్రస్తుతం ఇండియాను సందర్శించట మున్నది, పంచవర్ష ప్రణాళికలకింద ఇండియా ఆర్థిక పారిశ్రామికాభివృద్ధిలో బ్రిటిష్ పారిశ్రామిక ప్రయత్నము నైపుణ్యము నిర్వహించుకున్న ప్రముఖ పాత్రను మరింతగా ప్రస్ఫుటంచేస్తున్నది- బిటన్‌లోని ముఖ్యపరిశ్రమలన్నిటికీ బ్రిటిష్‌పరిశ్రమల సమాఖ్య ప్రతినిధి యైనటువంటిది- ఈసమాఖ్య ఉన్నత అధికారాలలో నాకరైన స్టీఫెన్ గార్విన్‌గారు సుమారు ఒక సంవత్సరంకిందట ఇండియాకొచ్చి, దాని ద్వితీయ పంచవర్షప్రణాళికపై ప్రత్యేకపరిశీలన జరిపారు- ఆయన ఇచ్చిన నివేదిక సమగ్రమైనది, ఉత్తమోత్తమమైనటు వంటిదిఅని అందరూ అంగీకరించి యున్నారు- ఇప్పుడు బ్రిటిష్‌పరిశ్రమల సమాఖ్య డైరెక్టరు జనరల్ స్వయంగా ఇండియాకొచ్చి పరిశీలనలు జరుపుతున్నారు- ఈపరిశీలనల ఫలితంగా ఆయన వచ్చేనిర్ణయాలు, పరిశ్రమలలో ఇండో బ్రిటిష్ భవిష్యత్ సహకారాభివృద్ధికి ఎంతో ముఖ్యమైనవుతాయనుట స్పష్టం.

